జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శనివారం 10 అక్టోబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయనం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



# పూల సోయగాలతో బతుకమ్మ సంబరాలు

రంగురంగుల పూలతో అలరించిన విద్యార్థినులు..

ఆటపాటలతో పాఠశాలలో పండుగ వాతావరణం



## కోటాలపల్లిలో అభివృద్ధి పనులను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



గ్రామంలో అభివృద్ధి పనుల పరిశీలన

అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్లు, డ్రైనేజీ, సోక్‌పిట్ పనులపై ప్రత్యేక దృష్టి

## బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్

దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం

జిల్లా ఎక్సైజ్ అధికారి బి. ముకుంద రెడ్డి

రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ సి.హరి కిరణ్

సెలవు దినములలో దరఖాస్తులు తీసుకొనుట



## నాగన్న బావి పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కామారెడ్డి బాలికల జట్టు

నేటి నుంచి 12 వరకు జూనియర్ బాలికల అండర్-20 పోటీలు

క్రీడాకారిణులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, రవాణా ఖర్చుల అందజేత






## హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై యువతలో అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)**పెంపునకు బైక్ ర్యాలీంహెచ్ఐవీ నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం -- అదనపు కలెక్టర్ విక్టర్ హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై యువతలో విస్తృత అవగాహన కల్పించి, వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు శుక్రవారం కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి నిర్వహించిన హెచ్ఐవీ, ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై గిరితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా యువతకు సరైన అవగాహన ఉండాలని అన్నారు. వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించి, నివారణ మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# కోటాలపల్లిలో అభివృద్ధి పనులను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

గ్రామంలో అభివృద్ధి పనుల పరిశీలన

అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్లు, డ్రైనేజీ, సోక్‌పిట్ పనులపై ప్రత్యేక దృష్టి





**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 9(ప్రజాజ్యోతి)**కామారెడ్డి మండలం కోటాలపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి గ్రామంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, కమ్యూనిటీ సోక్‌పిట్, డ్రైనేజీ వ్యవస్థ, ఎండ్ సోక్‌పిట్ పనులను సందర్శించి వాటి నిర్వహణ, ప్రస్తుత పరిస్థితులను పరిశీలించారు.

ముందుగా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి అక్కడి నిర్వహణ, పిల్లలకు అందుతున్న సేవలు, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రాధాన్యతను వివరించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణ పథకం సక్రమంగా అమలయ్యేలా చూడాలని, ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సోక్‌పిట్, డ్రైనేజీ వ్యవస్థ, ఎండ్ సోక్‌పిట్ పనులను సందర్శించి పరిశీలించారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మురుగునీటి నిర్వహణ సక్రమంగా ఉండటం వల్ల గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుందని, ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల నిర్వహణపై సంబంధిత సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం ముఖ్యమని ఈ పర్యటన ద్వారా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్ సురేఖ, ఆయమ్మ రాజవ్వ, పంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపడమే నా సంకల్పం!

ప్రతి అర్హుడికీ కృత్రిమ అవయవాలు అందించడమే లక్ష్యం

గ్రామాల వారీగా వివరాలు సేకరించండి.. నాయకులు, ప్రజాప్రతినిధులకు పోచారం భాస్కర్ రెడ్డి విజ్ఞప్తి



**బాన్సువాడ, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):** వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారికి అండగా నిలవడమే తన లక్ష్యమని నిజామాబాద్ మాజీ డీసీసీబీ చైర్మన్, బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పోచారం భాస్కర్ రెడ్డి తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కృత్రిమ చేతులు, కాళ్లు పొందలేక ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులకు అవసరమైన సహాయక పరికరాలను అందించేందుకు ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో అంగవైకల్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా కృత్రిమ అవయవాలు అందించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గత సెప్టెంబర్ 30న బాన్సువాడ పట్టణ కేంద్రంలో ముగ్గురికి కృత్రిమ అవయవాలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ సేవా కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు విస్తరించి, అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించడమే తన ప్రధాన ఉద్దేశమని వివరించారు.

**గ్రామాల వారీగా దివ్యాంగుల వివరాలు సేకరించాలి**

ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులకు పోచారం భాస్కర్ రెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో అంగవైకల్యంతో బాధపడుతున్న వారి ఇళ్లకు వెళ్లి, వారి పూర్తి వివరాలు, ఫోన్ నంబర్లు, అంగవైకల్యానికి గల కారణం, వారికి అవసరమైన కృత్రిమ అవయవాలు, ఇతర సహాయక పరికరాల వివరాలను సేకరించి అందించాలని కోరారు. దసరా పండుగ అనంతరం మండలాల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల విజయవంతమైన నిర్వహణకు నాయకులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమ న్నారు. గ్రామాల్లోని అర్హులైన దివ్యాంగులను గుర్తించి, వారికి శిబిరాల గురించి సమాచారం అందించడంతోపాటు, శిబిరాలకు తీసుకువచ్చేలా సహకరించాలని కోరారు.

**ప్రతి ఒక్కరికీ ఆత్మవిశ్వాసంతో జీవించే అవకాశం కల్పించాలి**

ఆర్థిక స్థోమత లేక కృత్రిమ అవయవాలను సమకూర్చుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు సహాయం అందించడం ద్వారా వారు ఆత్మవిశ్వాసంతో తమ జీవితాలను కొనసాగించేందుకు అవకాశం కల్పించవచ్చని పోచారం భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, అవసరమైన వారికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. మన చిన్న ప్రయత్నం ఒకరి జీవితంలో గొప్ప మార్పుకు నాంది కావచ్చని, ఈ సేవా కార్యక్రమం ద్వారా అర్హులైన ఒక్కరు కూడా సహాయానికి దూరం కాకుండా చూడాలని అన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, నియోజకవర్గంలోని ప్రతి దివ్యాంగుడికి అవసరమైన సహాయం అందేలా కృషి చేయాలని పోచారం భాస్కర్ రెడ్డి కోరారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కామారెడ్డి బాలికల జట్టు

నేటి నుంచి 12 వరకు జూనియర్ బాలికల అండర్-20 పోటీలు

క్రీడాకారిణులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, రవాణా ఖర్చుల అందజేత



**కామారెడ్డి, రూరల్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు కామారెడ్డి జిల్లా జూనియర్ బాలికల జట్టు బయలుదేరింది. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల అండర్-20 కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు ప్రాతినిధ్యం వహించనుంది. కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన క్రీడాకారిణులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించారు. జిల్లా బాలికల జట్టు మెరుగైన ప్రతిభ కనబరిచి విజయాలతో తిరిగి రావాలని అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు.

**క్రీడాకారిణులకు ప్రోత్సాహం**

రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్న బాలికలకు అవసరమైన క్రీడా దుస్తులను లింగంపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ అందజేశారు. అదేవిధంగా జట్టు ప్రయాణానికి అవసరమైన రవాణా ఖర్చులను జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గడిల భాస్కర్, రాజు అందించారు. క్రీడాకారిణులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ వారిని ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

**జట్టుకు కోచ్‌గా గోపి, మేనేజర్‌గా గణేష్**

కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్న బాలికల జట్టుకు కోచ్‌గా గోపి, మేనేజర్‌గా గణేష్ వ్యవహరించనున్నారు. పోటీల్లో క్రీడాకారిణులు క్రమశిక్షణతో ఆడి జట్టుకు మంచి పేరు తీసుకురావాలని అసోసియేషన్ ప్రతినిధులు సూచించారు. జట్టు సభ్యులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేసేలా కోచ్, మేనేజర్ వ్యవహరించనున్నారు.

**రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారిణులు వీరే..**

కామారెడ్డి జిల్లా తరపున రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల అండర్-20 కబడ్డీ పోటీలకు ఎంపికైన జట్టులో కెప్టెన్‌గా కే. నికిత వ్యవహరించనుండగా, ఉష, సుస్మిత, అంజలి, సంధ్య, సమన్విత, కీర్తన, లావణ్య, వంశిక, రిషిత, ఆరాధ్య, నితీశా, వింధ్యశ్రీ, రుచిక సభ్యులుగా ఉన్నారు.

**క్రీడాకారిణులకు అసోసియేషన్ శుభాకాంక్షలు**

కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బాణాల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్. రాజు, ట్రెజరర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. నగేష్, జాయింట్ సెక్రటరీ పి. జగదీశ్వర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు ప్రభు తదితరులు జిల్లా జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాస్ఫూర్తితో ఆడి కామారెడ్డి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారిణులకు సహకారం అందించిన లింగంపల్లి గ్రామ సర్పంచ్ రమేష్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గడిల భాస్కర్, రాజుకు అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కబడ్డీ క్రీడ అభివృద్ధికి అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందని అధ్యక్షుడు బాణాల భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బాలికలు క్రీడల్లో మరింతగా రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## చిరుత దాడిలో లేక దూడ మృతి



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 9** లింగంపేట మండలంలోని మోతే గ్రామము శివారులో నీ వ్యవసాయ పంట చేను వద్ద కట్టేసి ఉంచిన లేగ దూడను శుక్రవారం తెల్లవారుజామున చిరుత దాడిలో లేగ దూడ మృతి చెందింది అని గొల్ల ప్రభాకర్ అనే రైతు అటవీ శాఖ అధికారులకు తెలియజేశాడు, బాధిత రైతు నష్టపరిహారం కోరగా అధికారులు ఈ అంశంపై పైన అధికారులకు నివేదిక పంపుతామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 9** లింగంపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు, విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటిచెప్పారు విద్యార్థులతో అధ్యాపకులు మరియు అధ్యాపకురాలు శ్రీలత, అంజమ్మ, సంధ్యారాణి, బతుకమ్మను పేర్చారు, బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ విద్యార్థిని విద్యార్థులకు,అధ్యాపకులకు వివరించారు.

## దివ్యాంగుడికి బ్యాటరీ వాహనం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాప్రజావాణిలో దివ్యాంగుడి విజ్ఞప్తికి స్పందించి బ్యాటరీ వాహనం అందజేతప్రజావాణి కార్యక్రమంలో బిచ్కుంద మండలానికి చెందిన దివ్యాంగుడు గండ మల్లా గంగాధర్, చేసిన విజ్ఞప్తికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ సమీపంలో ఆయనకు బ్యాటరీ విల్ చైర్ అందజేశారు.ప్రజావాణికి వచ్చిన దివ్యాంగుడు తన ఇబ్బందులను జిల్లా కలెక్టర్‌కు వివరించి, తన రోజువారీ అవసరాలకు, జీవనోపాధికి ఉపయోగపడేలా బ్యాటరీ వాహనం అందించాలని కోరారు. ఆయన పరిస్థితిని సానుకూలంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, మరుసటి రోజు కలెక్టరేట్‌కు పిలిపించి బ్యాటరీ వాహనాన్ని అందజేశారు.ప్రజల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని, అర్హులైన వారికి అవసరమైన సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి డి డబ్ల్యుఓ వెంకటేష్, పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలలో నశా ముక్త్ భారత్ కార్యక్రమం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో మేరా యువ భారత్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాన్సువాడలోని ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలలో నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా నశా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాన్సువాడ ఎక్సైజ్ సీఐ లావణ్య సంధ్య,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ గంగాధర్ ఈ సందర్భంగా ఎక్సైల్ సీఐ లావణ్య సంధ్య మాట్లాడుతూ..! మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, యువత జీవితాల పై వాటి ప్రభావం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మంచి జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని అటువైపు సాగాలని అన్నారు. మత్తు వల్ల తాను నాశనం అవుతూ తన కుటుంబాన్ని కూడా నాశనం చేస్తుంది. అలాంటి మత్తు జోలికి వెళ్ళకూడదు వెళ్లినచో నేటి రోజుల్లో కఠినాతి కఠినమైన శిక్షలు కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది అని అన్నారు. నశా ముక్త్ భారత్‌పై నిర్వహించిన నినాదాల కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.కార్యక్రమం చివరలో విద్యార్థులు, అతిథులు, అధ్యాపకులతో నశా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించి, మత్తు రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేరా యువ భారత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ సునిల్ రాథోడ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై యువతలో అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)**పెంపునకు బైక్ ర్యాలీదహెచ్ఐవీ నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం -- అదనపు కలెక్టర్ విక్టర్ హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై యువతలో విస్తృత అవగాహన కల్పించి, వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు శుక్రవారం కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి నిర్వహించిన హెచ్ఐవీ, ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై గిరితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా యువతకు సరైన అవగాహన ఉండాలని అన్నారు. వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించి, నివారణ మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం పెంపొందించాలని సూచించారు. హెచ్ఐవీ నివారణకు వైద్యారోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు.

ఈ బైక్ ర్యాలీ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ప్రారంభమై నూతన బస్టాండ్, నిజాంసాగర్ చౌరస్తా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రైల్వే స్టేషన్, సిరిసిల్ల రోడ్డు మీదుగా రామారెడ్డి చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం తిరిగి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద ముగిసింది. ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది హెచ్ఐవీ,



ఎయిడ్స్ నివారణపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.

**హెచ్ఐవీ నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు**

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.ఎన్. గిరి మాట్లాడుతూ, హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. వ్యాధి పట్ల వివక్ష చూపకుండా, బాధితులకు గౌరవం, సహకారం అందించాలని సూచించారు. నివారణ చర్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, యువత ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. హెచ్ఐవీ రహిత జిల్లాగా కామారెడ్డిని తీర్చిదిద్దేందుకు కృషి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి మాట్లాడుతూ, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో హెచ్ఐవీ నివారణ, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు



వైద్యారోగ్య శాఖ ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. యువతలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై మరింత చైతన్యం కల్పించేందుకు రానున్న రోజుల్లోనూ విస్తృతంగా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. హెచ్ఐవీ నివారణపై సరైన అవగాహన కల్పిస్తూ, కామారెడ్డిని హెచ్ఐవీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, డాక్టర్ వెంకట్ స్వామి, డాక్టర్ రోహిత్, డాక్టర్ సాయి ఈశ్వరి, డాక్టర్ స్నేహ, డాక్టర్ అంచల్, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి సుధాకర్, ఉప జిల్లా విస్తరణ మరియు మాధ్యమ అధికారి వేణుగోపాల్, ఓఎస్డీ చలపతి, ఈసీ స్వామి, రమేష్, కార్యాలయ పర్యవేక్షకుడు అమ్రీష్, కార్యాలయ సిబ్బంది, హెచ్ఐవీ ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, రాజీవ్‌నగర్, ఇస్లాంపురా సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాగన్న బావి పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి







**లింగంపేట్ అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలోని నాగన్న గారి బావిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించి, అక్కడి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. బావి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాగన్న గారి బావి పరిసరాల్లో ఎలాంటి అపరిశుభ్రతకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బావి పరిసరాల్లో ఆహార పదార్థాలను వినియోగించకుండా తగిన చర్యలు చేపట్టాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని ఆదేశించారు. పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో ప్రవీణ్, మండల స్పెషల్ ఆఫీసర్ సురేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు నల్లమడుగు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎంపిక.



జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు నల్లమడుగు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎంపిక

**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 9** హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో బుధవారం నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ స్విమ్మింగ్ టోర్నమెంట్ 2026--27లో ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన లింగంపేట మండలం, నల్లమడుగు కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ కె. కోటేశ్వరరావును పలువురు అభినందించారు ఈ పోటీలో 50 మీటర్ల, 400 మీటర్ల, విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం అని పలువురు అభినందించారు, ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్ రావు, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు రజనీకాంత్ గౌడ్, నల్లమడుగు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు కే కోటేశ్వరరావును అభినందించారు, ఉపాధ్యాయ వృత్తిలో బాధ్యతలు నిర్వహిస్తూనే క్రీడల్లోను ప్రతిభ చాటుకోవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు, జాతీయస్థాయి పోటీల్లో విజయాలు సాధించి రాష్ట్రానికి, జిల్లాకు, లింగంపేట మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# బీసీ కాలనీ పాఠశాల నందు బతుకమ్మ సంబరాలు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 9** లింగంపేట మండలంలోని పోల్కంపేట్ లో గల బీసీ కాలనీ పాఠశాల నందు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు మాధురి, పండగ విశిష్టత గురించి పిల్లలకు చెప్పారు, ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, ఎల్కేపి ప్రతినిధి నవనీత, ప్రియాంక, పోచవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** స్థానిక ఎంపిపిఎస్ పోసానిపేట్ మరియు హరిజనవాడ ప్రైమరీ పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగాయి. ?ఈ సందర్భంగా విద్యార్థులందరు రంగు రంగుల పూలతో బతుకమ్మలను ఎంతో మనోహరంగా అలంకరించారు. పాఠశాల ప్రాంగణంలో సాంప్రదాయ పాటలు, ఆటలు, నృత్యాలతో విద్యార్థులు అందరినీ అలరించి ఆనందపరిచారు. ?ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోస్నా దేవి, ప్రశాంత్ కుమార్ మాట్లాడూతూ...! పూలతో పూజించే ఏకైక సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని, చెరువులను గౌరవించే ఈ పండుగ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ?అనంతరం విద్యార్థులందరికీ రుచికరమైన బొబ్బర్ల ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ బృందం శివకృష్ణ, శ్రీనివాస్, పాఠశాల యాజమాన్య కమిటీ ,చైర్మన్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు

# విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించాలి



జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**లింగంపేట్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** లింగంపేటమండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించి, పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, వారికి అందిస్తున్న భోజన సదుపాయాలు, విద్యాబోధన, వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల భవిష్యత్తు లక్ష్యాలను తెలుసుకుని, వారి అభిప్రాయాలను ఆసక్తిగా విన్నారు. అనంతరం పాఠశాలలోని నిల్వ గది, కళా గదులను పరిశీలించారు. విద్యార్థినులు, పాఠశాల సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఉప ఇంజినీరింగ్ అధికారిని ఆదేశించారు. అలాగే, విద్యార్థినులకు మెరుగైన క్రీడా వసతులు కల్పించేందుకు పాఠశాల ఆటస్థలాన్ని చదును చేయడానికి రూ.3 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, సౌకర్యవంతమైన వసతి అందేలా చూడాలని తెలిపారు. విద్యార్థినులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని, పాఠశాలలో చేపట్టిన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మల్లికార్జున్, ఎల్లారెడ్డి ఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ, మండల విద్యాధికారి, పాఠశాల ప్రత్యేక అధికారి, గ్రామ సర్పంచ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సొసైటీ డైరెక్టర్ కు సన్మానం



**రామారెడ్డి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ గా పోసానిపేట్ గ్రామం నుండి ఎన్నికైనటువంటి నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి పోసానిపేటట్ గ్రామ 7వ వార్డ్ మెంబర్ బండి రూప పోచయ్య తమ గెలుపు కు కీలకంగా పాత్ర వహించిన శ్రీనివాస్ రెడ్డి కి శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, ఉప సర్పంచ్ అంజయ్య, బండి పోచయ్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరేష్,జిపిఓ కిషన్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి,బండి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# భవిత దివ్యాంగుల కు ఫిజియోథెరపీ






డాక్టర్ అక్షయ్ కుమార్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని భవిత దివ్యాంగుల పాఠశాలలో శుక్రవారంఫిజియోథెరపీ కాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ పాల్గొని తల్లిదండ్రులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా డాక్టర్ సేవలు పొంది వైకల్యాలను కొంత వరకు నివారించు కోగలరని తెలియజేశారు. అలాగే డాక్టర్ సరైన సూచనలు సలహాలు అందించి క్రమం తప్పకుండా ఇంటివద్ద ఫిజియోథెరపీ చేస్తూ ఉన్నట్లయితే పిల్లలకు వారి వైకల్యాలను కొంత వరకు న్యాయం చేసే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు అలాగే ప్రత్యేక ఉపాధ్యాయుడు రమేష్, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ మహబూబ్, పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా కస్టమ్ మిల్లింగ్ బియ్యం పంపిణీ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**లింగంపేట్ అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)** లింగంపేటలోని ఉమా మహేశ్వర్ రైస్ మిల్లును శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తనిఖీ చేసి, మిల్లులో జరుగుతున్న ధాన్యం మిల్లింగ్ ప్రక్రియతో పాటు కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్) పంపిణీ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లులో ధాన్యం మిల్లింగ్ కార్యకలాపాలను పరిశీలించిన కలెక్టర్, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ), తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు సరఫరా చేయాల్సిన సీఎంఆర్ బియ్యం నిల్వలు, ఇప్పటివరకు పంపిణీ చేసిన బియ్యం పరిమాణం, ఇంకా పెండింగ్‌లో ఉన్న బియ్యం వివరాలపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బియ్యం పంపిణీని వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌సీఐ, పౌర సరఫరాల సంస్థకు బియ్యం సరఫరా పూర్తి చేయాలని మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, బియ్యం పంపిణీకి సంబంధించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని రైస్ మిల్లుల యాజమాన్యాలు తమకు కేటాయించిన సీఎంఆర్ బియ్యాన్ని నిర్ణీత గడువులోగా పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. బియ్యం సరఫరాలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్డీఓ ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్

దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం
జిల్లా ఎక్సైజ్ అధికారి బి. ముకుంద రెడ్డి
రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ సి.హరి కిరణ్
సెలవు దినములు లో దరఖాస్తులు తీసుకొనుట





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ప్రత్యేక అనుమతి దరఖాస్తుదారుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ సెలవు దినాలైనా అక్టోబర్(10)రెండవ శనివారం మరియు(11)ఆదివారం ఉదయం 10.30 నుండి 5.30 సాయంత్రం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపినారు.నూతన బార్ ఏర్పాటుకు సంబంధించి జిల్లా అబ్కారీ కార్యాలయంలో ఇప్పటివరకు (20) దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ఫారం-1 ఏ, ద్వారా రూ.1 లక్షను డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలాన్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలని సూచించారు. దరఖాస్తులను అక్టోబర్ 12వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా అబ్కారీ కార్యాలయంలోని కార్యాలయ పనివేళల్లో సమర్పించవచ్చని తెలిపారు. ఎంపికైన బార్‌కు సంబంధించి సంవత్సరానికి రూ.30 లక్షల ఎక్సైజ్ పన్నును ప్రభుత్వానికి నిబంధనల ప్రకారం విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బార్ కేటాయింపు ప్రక్రియను అక్టోబర్ 16వ తేదీన ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు జిల్లా అబ్కారీ అధికారి తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## యాసంగి సాగు నీటి సంరక్షణ చర్యలపై దృష్టి సారించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి -- కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ రూపొందించాలి రాష్ట్రంలో ప్రస్తుత వర్షపాత పరిస్థితులు, వానాకాలం పంటల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని యాసంగి సాగు ప్రణాళికను పకడ్బందీగా రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన దృశ్యమాధ్యమ సమావేశంలో మాట్లాడారు.ముఖ్యమంత్రి రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడనున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని దూరదర్శన్‌తో పాటు ఇతర టెలివిజన్ మాధ్యమాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. రైతులు, అధికారులు జిల్లాలోని రైతు వేదికల వద్ద పాల్గొనేలా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ రూపొందించిన కరువు మార్గదర్శకాలకు అనుగుణంగా వర్షపాతం, పంటల పరిస్థితులు, నీటి లభ్యత తదితర అంశాలపై సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తూ, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిగణనలోకి తీసుకొని పంటల ఎంపికపై రైతులకు తగిన మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. రాబోయే తొమ్మిది నెలల పాటు నీటి లభ్యతకు సంబంధించిన సవాళ్లను ఎదుర్కొనేందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నీటి సంరక్షణ పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రాల్లో నీటి గుంటల నిర్మాణం, ఇంకుడు కుంటల ఏర్పాటు, భూగర్భ జలాల పునరుద్ధరణ, బోరుబావుల పునర్భరణ, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులను గుర్తించి అమలు చేయాలన్నారు. వచ్చే వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు నీటి వనరులను సంరక్షించడం, భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించడం లక్ష్యంగా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఈ పనుల ద్వారా గ్రామాల్లో శాశ్వత ఆస్తుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు పంటల ఎంపికపై అవగాహన కల్పించడం, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయడం ద్వారా కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ దృశ్యమాధ్యమ సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు పాశం కుమార్‌కు సన్మానం





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 9** ఇందల్వాయి: మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన పాశం కుమార్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి పోరాడిన ఇందల్వాయి గ్రామానికి చెందిన పాశం కుమార్‌ను మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సన్మానించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో ఇబ్బందులు, ఆటంకాలు ఎదుర్కొంటూ, కేసులకు భయపడకుండా పోరాటం కొనసాగించిన ఉద్యమకారులను పార్టీ ఎప్పటికీ గుర్తించి గౌరవిస్తుందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాశం కుమార్‌తో పాటు డిచ్‌పల్లి మండలానికి చెందిన శేఖర్, కొండ కృష్ణ, సిరికొండ తోట రాజన్న తదితరులు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని గుర్తుచేశారు. అలాగే ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి వంటి నాయకులు సైతం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులను పక్కనపెట్టి, ప్రస్తుతం కొందరు తామే ఉద్యమం చేశామంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శలు చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. భవిష్యత్తులో జరిగే పోరాటాల్లోనూ ఉద్యమకారులకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం



కామారెడ్డి జిల్లా బాలికల జట్టు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర స్థాయి కబడ్డీ ఈనెల 10 నుండి 12 వరకు జరిగే జూనియర్ గర్ల్స్ (యూ/20) పోటీలకు బయలుదేరిన కామారెడ్డి బాలికల జిల్లా జట్టు కామారెడ్డి డిస్ట్రిక్ట్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ బాణాల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ .రాజు ట్రెజరర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. నగేష్, జాయింట్ సెక్రటరీ పి .జగదీశ్వర్ ఈసీ మెంబర్ ప్రభు మరియు బాలికల జట్టుకు స్పోర్ట్స్ డ్రెస్సులను లింగంపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ మరియు రవాణా ఖర్చులను కబడ్డీ జిల్లా చైర్మన్ గడిల భాస్కర్, రాజు ఇవ్వడం జరిగింది. అసోసియేషన్ జిల్లా జట్టుకు బాలికల జట్టుకు కోచ్ గా గోపి,మేనేజర్ గా గణేష్ వ్యవహరిస్తారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన జూనియర్ బాలికల జట్టు కే.నికిత (కెప్టెన్), ఉష , సుస్మిత, అంజలి, సంధ్య,సమన్విత, కీర్తన ,లావణ్య వంశిక, రిషిత, ఆరాధ్య,నితీశా, వింధ్యశ్రీ, రుచిక,బాణాల భాస్కర్ రెడ్డి అధ్యక్షులు కామారెడ్డి జిల్లా కబడి అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం బయలుదేరడం జరిగింది.

## తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దులో వాహనాల తనిఖీలు ముమ్మరం

మద్యం, గంజాయి అక్రమ రవాణా నివారణకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా






**మద్నూర్ అక్టోబర్ 09:( ప్రజా జ్యోతి )**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సలాబత్‌పూర్ వద్ద తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దులో అబ్కారీ (ఎక్సైజ్) శాఖ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి (ఈఎస్) ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు డీటీఎఫ్ సీఐ శ్రీనివాసులు, చెక్‌పోస్ట్ సీఐ మహమ్మద్ అక్బర్ హుస్సేన్ ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

**అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యం**

రాష్ట్ర సరిహద్దుల మీదుగా మద్యం, గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సరిహద్దు దాటే వాహనాలను పరిశీలిస్తూ, అక్రమ రవాణాకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.

**బెల్ట్ షాపులు, కల్తీ కల్లు నివారణకు చర్యలు**

మద్యం అక్రమ విక్రయాలు, బెల్ట్ షాపులు, కల్తీ కల్లు తయారీ, విక్రయాలను అరికట్టేందుకు కూడా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సరిహద్దు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు, నిఘా చర్యలు కీలకమని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు కూడా అక్రమ మద్యం విక్రయాలు, నిషేధిత పదార్థాల రవాణా వంటి అంశాలు తమ దృష్టికి వస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి ముకుంద రెడ్డి ఆదేశాలతో, డీటీఎఫ్ సీఐ శ్రీనివాసులు, చెక్‌పోస్ట్ సీఐ మహమ్మద్ అక్బర్ హుస్సేన్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ తనిఖీల ద్వారా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణా నివారణకు శాఖ చర్యలు కొనసాగుతున్నాయి.

## సీఐ కి సన్మానం..



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) అక్టోబర్ 9** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ రామన్ ను శుక్రవారం రోజు బిజెపి మండల అధ్యక్షుడు జిర్రా మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు కార్యక్రమం లో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నరేష్ గౌడ్ పాల్దే గంగాదాస్ నల్ల పెంటయ్య పాలేపు సుమన్ మరంపల్లి రాజేశ్వర్ రాంచందర్ సంజయ్ గౌడ్ నూకల మల్లయ్య తాళ్ళ రాము ముని నాయక్ రవి ధనుంజయ్ కన్నా తదితరులు పాల్గొన్నారు

## వివేకవర్ధిని స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** దేవునిపల్లిలో గల వివేకవర్ధిని స్కూల్లో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డీజే లు పెట్టి ఆటపాటలతో బతుకమ్మను ఆడారు పాఠశాల హెడ్మాస్టర్ వేద, పిల్లలకు బతుకమ్మ యొక్క విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం అందరూ పాల్గొని పిల్లలని ఉత్సాహపరిచారు.

## ఆర్.కె. పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు






**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 9** లింగంపేట్ లో గల: ఆర్.కె. పబ్లిక్ స్కూల్, లో బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మమత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యామందిర్‌లో బతుకమ్మ సంబరాలు





**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** శ్రీ సరస్వతీ విద్యామందిర్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, మాతాజీలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు నల్ల నాగభూషణం మాట్లాడుతూ..! బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని పూజించే ఈ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని సూచించారు.కార్యక్రమంలో అకాడమిక్ ప్రిన్సిపల్ నాగేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధ బాలల వసతి గృహంలో అన్నప్రసాద వితరణ

శ్రీ పరంజ్యోతి భగవతి ఆలయం ఆధ్వర్యంలో





**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 09(ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సర్వదేవ పరంజ్యోతి అమ్మ భగవాన్ ఆశీస్సులతో ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డి మరియు అనాథ బాలల వసతి గృహంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 500 మందికి అన్న ప్రసాదాన్ని వితరణ చేయడం జరిగింది. ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టాలన్న అమ్మ భగవానుల సూచనలతో అన్నదాన కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించడం జరుగుతుందని ప్రతి మంగళవారం కల్కి ఆలయంలో మరియు పౌర్ణమి రోజున అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వేలాది మందికి ఆకలిని తీర్చడానికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సేవా భాగ్యం కల్పించిన పరంజ్యోతి అమ్మ భగవాన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్ కుమార్,డాక్టర్ బాలు, పార్శి శ్రీనివాస్ మంజుల, సిద్ధంశెట్టి శ్రీనివాస్,గంజి శ్రీనివాస్,కొమిరిశెట్టి దిగంబర్,ఎర్రం పోశెట్టి లు పాల్గొనడం జరిగింది.

# చిన్న మల్లారెడ్డి పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ ఉయ్యాలో పాటలకు విద్యార్థుల కోలాటాలు

జానపద గీతాలు, దాండియా నృత్యాలతో మార్మోగిన పాఠశాల ప్రాంగణం

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించిన వేడుకలు





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక పాఠశాల బాలుర, బాలికల విభాగాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ ఉయ్యాలో పాటలు, జానపద గీతాలు, దాండియా సంగీతానికి అనుగుణంగా విద్యార్థులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. చిన్నారుల ఆటపాటలు, కేరింతలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

**సంప్రదాయాలకు అద్దం పట్టిన బతుకమ్మ వేడుకలు**

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల వైభవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు మన ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవభావం పెంపొందించాలనే ఉద్దేశంతో పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. పండుగ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. సంప్రదాయ పాటలతో పాటు జానపద గీతాలు, దాండియా పాటలకు అడుగులు కలుపుతూ తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులంతా ఒకచోట చేరి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. బతుకమ్మ ఉయ్యాలో పాటలు పాఠశాల ప్రాంగణంలో మార్మోగగా, దాండియా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పాఠశాల వాతావరణం పండుగ శోభను సంతరించుకుంది. ప్రతిరోజూ పుస్తకాలు, పాఠాలతో గడిపే విద్యార్థులకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందాన్ని అందించడంతో పాటు తమలోని కళాత్మక ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయి.

**విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం**

విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను పరిచయం చేయడం కూడా ముఖ్యమని ఈ వేడుకలు చాటిచెప్పాయి. తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే బతుకమ్మ పండుగను పాఠశాల స్థాయిలో నిర్వహించడం ద్వారా చిన్నారులకు పండుగల పట్ల అవగాహన కల్పించే అవకాశం ఏర్పడింది. మన పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను గౌరవించడం, వాటి విశిష్టతను తెలుసుకోవడం, భావి తరాలకు వాటిని పరిచయం చేయడం అవసరమనే సందేశం ఈ కార్యక్రమంలో ప్రతిబింబించింది. పాఠశాలల్లో నిర్వహించే ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యతాభావాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర సహకారం, సమిష్టి భాగస్వామ్యం వంటి లక్షణాలను అభివృద్ధి చేయడానికి దోహదపడతాయి. అందరూ కలిసి ఒకే వేదికపై పండుగను జరుపుకోవడం ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం, ఉత్సాహం మరింత పెరుగుతాయి. పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించడం అభినందనీయమని ఈ వేడుకలు తెలియజేశాయి.

**విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన వేడుకలు**

చిన్న మల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. బతుకమ్మ పాటలు, జానపద గీతాలు, దాండియా నృత్యాలతో విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని వారిని ప్రోత్సహించారు. పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు ఆనందంగా గడుపుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల ప్రాధాన్యతను తెలుసుకునేలా ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, సి ఆర్ పి చిరంజీవి పి టీ ఐ గణేష్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భారతి బాయి, ఉపాధ్యాయులు ఉషారాణి, రాజ్యలక్ష్మి, సుశీల, విజయ, శోభతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. అందరూ కలిసి బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించి వేడుకలను విజయవంతం చేశారూ

## బాల్కొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి:**

**ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వేణుగోపాల స్వామి**

**ప్రజాజ్యోతి, బాల్కొండ, అక్టోబర్ 9**:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వేణుగోపాల స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ అస్తిత్వానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని, వాటి పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో కళాశాల ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు.

## రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం



**ధర్పల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 9** రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జిర్ర మహిపాల్ యాదవ్ అన్నారు..బోధన్ నుంచి జగిత్యాల వరకు సైకిల్ యాత్రలో పాల్గొన్న పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ ను పార్టీ నాయకులు శుక్రవారం రోజు సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల సమయంలో 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు విద్యుత్ కోతల వల్ల చేతికొచ్చిన పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన తెలిపారు రాష్ట్రంలో రైతు సమస్యలను గాలికి వదిలేసి ఓటు చోరీ పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మెరుగైన విద్యుత్ సరఫరా అందించి పంటలను కాపాడాలని కోరారు సకాలంలో రైతు భరోసా అందించి రైతు బీమా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు బిజెపి చేపట్టిన సైకిల్ యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని ఆయన గుర్తు చేశారు కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నరేష్ గౌడ్ పాల్దే గంగాదాస్ నల్ల పెంటయ్య పాలెపు సుమన్ మరంపల్లి రాజేశ్వర్ తాళ్ల రాంచందర్ సంజయ్ గౌడ్ నూకల మల్లయ్య తాళ్ళ రాము ముని నాయక్ రవి ధనుంజయ్ కన్నా తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**సిరికొండ ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు ప్రిన్సిపల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల సిరికొండ ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ లు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి పండుగ సందడిని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతుందని తెలిపారు. ఇలాంటి పండగలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థులకు మన సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని, వారిలో సాంస్కృతిక విలువలు, ఐకమత్య భావన అలవడతాయని అన్నారు. విద్యార్థులు విద్యాభ్యాసంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.

అనంతరం విద్యార్థినీ లు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. పాఠశాల ప్రాంగణంలో పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు. పూల పరిమళాలు, జానపద గీతాలు, విద్యార్థుల ఉత్సాహంతో పాఠశాల



ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట స్థాయి కబడ్డీ పోటీలకు రవీనా ఎంపిక

**అద్భుత ప్రతిభతో అండర్-20 బాలికల విభాగంలో సత్తా చాటిన బాలిక**



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:**అండర్-20 బాలికల కబడ్డీ విభాగంలో రేండ్ల రవీనా అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. మూడు రోజులుగా ముప్కల్ అకాడమీలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించింది.ఈ నెల 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్-20 బాలికల కబడ్డీ పోటీల్లో రవీనా పాల్గొననుంది. ఇప్పటికే పాఠశాల స్థాయిలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న ఆమె, మరోసారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. రవీనా సాధించిన ఈ విజయంపై ఆమె తల్లిదండ్రులతో పాటు గ్రామ సర్పంచ్ , ఉపసర్పంచ్ , గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రవీనాను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## జనన, మరణ ధ్రువపత్రాల కోసం నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి

**తహసీల్దార్ జి. బాలయ్య**

**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 9** ఇందల్వాయి మండల తహసీల్దార్ కార్యాలయంలో జనన, మరణ ధ్రువపత్రాల జారీకి సంబంధించి నోటిఫికేషన్ నంబర్ 27 ప్రకారం 2026 ఆగస్టు 6 నుంచి నిబంధనలు అమల్లోకి వచ్చినట్లు తహసీల్దార్ జి. బాలయ్య తెలిపారు. రెండేళ్లలోపు జనన, మరణ ధ్రువపత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని, రెండేళ్లకు పైబడిన జనన, మరణాల నమోదు కోసం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు తప్పుడు పత్రాలను సమర్పించి కార్యాలయాన్ని మోసం చేయవద్దని హెచ్చరించారు. ఇందల్వాయి మండల ప్రజలు ఈ నిబంధనలను గమనించి, సంబంధిత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జి. బాలయ్య కోరారు.



## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు గౌతమికి ఘన సన్మానం



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న జి. గౌతమి (ఎస్‌జీటీ)ని గుమ్మిర్యాల్ గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేశబోయిన జమున-సంజీవ్‌తో పాటు పాఠశాల విద్యాధికారులు, ఉపాధ్యాయులు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్తు అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందడం గౌతమి అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు చి. జ్యోతి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి అనంతరావు, పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయులు కె. కృష్ణచారి, ఉపాధ్యాయులు తారక్, సత్యానంద్, మమత, నవనీత, జ్యోత్స్న తదితరులు పాల్గొని గౌతమిని అభినందించారు.

**విద్యార్థులకు బెల్టుల పంపిణీ**

సన్మాన కార్యక్రమం అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తుల బెల్టులను గ్రామ సర్పంచ్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి విద్యాభివృద్ధికి సహకరించడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి మృతి.. తల్లిదండ్రులకు దిక్కెవరు?




**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 9** ఇందల్వాయి మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన పల్లికొండ గంగారం కుమారుడు పల్లికొండ రఘు (28) ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. పేద కుటుంబానికి చెందిన రఘు మృతితో తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని గ్రామస్తులు తెలిపారు.కుటుంబంలో నెలకొన్న ఆర్థిక సమస్యలు, జీవనోపాధికి ఎదురవుతున్న ఇబ్బందులతో కుటుంబాన్ని నడిపించడం కష్టంగా మారిందని స్థానికులు పేర్కొన్నారు. కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. పేద కుటుంబానికి చెందిన బాధిత తల్లిదండ్రుల పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి, ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీ సరస్వతీ విద్యామందిర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక
బతుకమ్మ పండుగ
రంగురంగుల పూలతో
బతుకమ్మల పేర్పు.. పాటలు, ఆటలతో విద్యార్థినుల సందడి



**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యామందిర్ హైస్కూల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పండుగ సందడి నెలకొనగా, విద్యార్థినులు, మాతాజీలు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ పండుగ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పూల సౌందర్యంతో పాఠశాల ప్రాంగణం పూలవనాన్ని తలపించగా, విద్యార్థినుల సందడితో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.

**బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించిన ప్రధానాచార్యులు**

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ నల్ల నాగభూషణం మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ప్రకృతితో ముడిపడిన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పూలను అందంగా పేర్చి బతుకమ్మగా కొలవడం తెలంగాణ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలకు ప్రాధాన్యతనిస్తూ, సంప్రదాయాలను తరతరాలకు అందించే గొప్ప పండుగ బతుకమ్మ అని వివరించారు.

బతుకమ్మ పండుగ వెనుక ఉన్న ఆచారాలు, సంప్రదాయాలు, పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. తెలంగాణ ప్రాంతంలో మహిళలు, యువతులు, చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ ప్రజల మధ్య ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తుందని అన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం మన సంస్కృతిలోని ప్రత్యేకతను చాటిచెబుతుందని పేర్కొన్నారు.

**పూలతో బతుకమ్మల పేర్పు.. పాటలతో సందడి**

బతుకమ్మ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు, మాతాజీలు వివిధ రకాల పూలను సేకరించి వాటిని అందంగా పేర్చి ఆకర్షణీయమైన బతుకమ్మలను రూపొందించారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ మహిళల సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పాటలు పాఠశాల ఆవరణలో మార్మోగాయి.విద్యార్థినులు ఆనందోత్సాహాలతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ కళ సంతరించుకుంది. పూల అందాలు, సంప్రదాయ వస్త్రధారణ, బతుకమ్మ పాటలు వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. విద్యార్థినుల్లో పండుగ పట్ల ఉన్న ఆసక్తి, ఉత్సాహం ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించాలి విద్యార్థులకు పుస్తక విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడం కూడా ఎంతో అవసరమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. బతుకమ్మ వేడుకల ద్వారా విద్యార్థినులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, పూల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేశారు. మన పూర్వీకుల నుంచి వారసత్వంగా అందిన పండుగలు, ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆధునిక విద్యతో పాటు విద్యార్థుల్లో మన సంస్కృతి పట్ల గౌరవభావాన్ని పెంపొందించడం ద్వారా భావితరాలకు తెలంగాణ సంప్రదాయాలను అందించవచ్చని తెలిపారు. పాఠశాల స్థాయిలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, సామూహిక భావన, సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవడంతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ వేడుకలు విద్యార్థినుల్లో పండుగ పట్ల మరింత ఆసక్తిని పెంచడంతో పాటు తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని చాటిచెప్పాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ప్రిన్సిపల్ శ్రీ నాగేష్, ఆచార్య బృందం, విద్యార్థులు, మాతాజీలు పాల్గొన్నారు.

# తెలంగాణలో నిరుద్యోగులకు ఊరట వయోపరిమితి రెండేళ్లు పెంపు!

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో యూనిఫామ్ ధరించి సమాజానికి సేవ చేయాలనే లక్షల మంది నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయంతో భారీ ఊరటనిచ్చింది. గత కొంతకాలంగా నోటిఫికేషన్ల ఆలస్యం, కరోనా తదనంతర పరిణామాల వల్ల వయసు మించిపోయి ఆందోళన చెందుతున్న అభ్యర్థుల విన్నపాలను ప్రభుత్వం సానుకూలంగా మన్నించింది. ఈ క్రమంలోనే వివిధ యూనిఫామ్ సర్వీసెస్ శాఖల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని అదనంగా మరో రెండేళ్లు పెంచుతూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన తాజా జీవో నెంబర్ 122 ప్రకారం రాష్ట్రంలోని ఏడు ప్రధాన యూనిఫామ్ శాఖల్లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు లభించనుంది. ఇప్పటికే మే 18, 2026 నుంచి ప్రభుత్వం ఐదేళ్ల వయోపరిమితి పెంపును అమలు చేస్తోంది. ఇప్పుడు దానికి అదనంగా మరో రెండేళ్లు జోడించడంతో అభ్యర్థులకు లభించే మొత్తం వయోసడలింపు ఏకంగా 7ఏళ్లు చేరింది. దీని వల్ల వయసు పైబడి పోటీకి దూరమవుతున్న వేలాది మంది అభ్యర్థులకు మళ్లీ ప్రాణం పోసినట్టు అయ్యింది.ఈ వయోపరిమితి పెంపు వర్తించే ప్రధాన శాఖలు ఏంటంటే... తెలంగాణ పోలీస్ శాఖ అయిన సివిల్ ఎస్ఐ కానిస్టేబుల్, ఏఆర్, టీఎస్ఎస్‌పీ , కమ్యూనికేషన్స్ పోస్టులకు వర్తిస్తుంది. అగ్నిమాపక శాఖలోని ఫైర్‌మెన్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్స్ పోస్టులకు ఇది అమలు అవుతుంది. జైళ్ల శాఖ డిప్యూటీ జైలర్, వార్డర్ పోస్టుల్లో వర్తింపజేస్తారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్ శాఖ, రవాణా శాఖ, అటవీ శాఖలోని ఉద్యోగాలకు కూడా వర్తింపజేస్తారు.

**ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది?**

ఈ వయోపరిమితి పెంపు నిర్ణయం కేవలం భవిష్యత్‌లో వచ్చే నోటిఫికేషన్లకే పరిమితం కాదు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పోలీస్ నియామక ప్రక్రియకు కూడా ఈ ఏడేళ్ల సడలింపు వర్తిస్తుందని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. దీంతో ఇప్పటికే అప్లై చేయలేకపోయిన అభ్యర్థులకు మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి అవకాశం కల్పించే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంతో సామాన్య కేటగిరీ అభ్యర్థులతోపాటు రిజర్వేషన్ వర్గాల వారికి కూడా గరిష్ఠ వయస్సు గణనీయంగా పెరిగింది.

# పిఆర్టీయు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.

**ప్రజాజ్యోతి, రెంజల్.**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న విజయలక్ష్మి, తహెర్ లను పిఆర్టీయు మరియు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా పి ఆర్ టీ యు మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ మాట్లాడుతూ రెంజల్ మండలానికి సంబంధించి ఇద్దరు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో గల ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ కట్టా ఆంజనేయులు దూపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి,పి ఆర్ టీ యు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర బాద్యులు నాందేవ్,కృష్ణ, శంకర్, బాలకృష్ణ, కిషోర్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్కోల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలో గడ్కోల్ గ్రామంలో తెలంగాణ పూల పండుగయిన బతుకమ్మ పండుగను గడ్కోల్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు తల్లితండ్రులు కలిసి ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పూలతో బతుకమ్మ ను పేరించి, పూజించారు. అనంతరం బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి ఎంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుక శ్రీనివాస్,ఉపాధ్యాయులు దిలీప్, మజహర్, సంధ్య, జ్యోతి, స్నేహ, శైలజ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పిఆర్టీయు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.



**ప్రజాజ్యోతి, రెంజల్.**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న విజయలక్ష్మి, తహెర్ లను పిఆర్టీయు మరియు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా పి ఆర్ టీ యు మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ మాట్లాడుతూ రెంజల్ మండలానికి సంబంధించి ఇద్దరు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో గల ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ కట్టా ఆంజనేయులు దూపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి,పి ఆర్ టీ యు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర బాద్యులు నాందేవ్,కృష్ణ, శంకర్, బాలకృష్ణ, కిషోర్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడి పాఠశాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారిన పాఠశాల ఆవరణ





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు కలిసి అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయబద్ధంగా పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ముఖ్యంగా 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ విద్యార్థులు ఆలపించిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. దాండియా నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ**

బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ప్రకృతితో ముడిపడిన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ మహిళలకు ఎంతో ప్రత్యేకమైనది. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ ఆడిపాడటం తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగం. పూల అందాలు, జానపద గీతాలు, సంప్రదాయ నృత్యాలతో బతుకమ్మ వేడుకలు ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపుతాయి. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పుస్తక పాఠాలతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రత్యక్షంగా పరిచయం చేయడం ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఐకమత్యం, సామూహిక భాగస్వామ్య భావన పెంపొందుతాయని తెలిపారు. పండుగ వేడుకల్లో విద్యార్థుల తల్లులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. విద్యార్థుల ఆటపాటలు, బతుకమ్మ పాటలు, దాండియా నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు వేద, రంజిత, మౌనిక, జ్యోతి, విద్యార్థులు, వారి తల్లులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# న్యావనంది గ్రామంలో మినీ వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ దీపా నరేందర్



**సిరికొండ, ప్రజాజ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని న్యావనంది గ్రామంలో వేసవి కాలంలో దృష్టిలో పెట్టుకొని నాలుగు మినీ వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ మామిడి కింద దీపా నరేందర్ రానున్న వేసవి కాలంలో గ్రామ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందస్తుగా వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరోల్లగంగాధర్, గ్రామపంచాయతీ పాలకవర్గం పంచాయతీ సెక్రెటరీ తిరుపతి కారోబర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రైతులను దోచుకుంటే సహించేది లేదు! రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పోరాటం



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకుల మాట్లాడుతూ కష్టపడి పండించిన వరి ధాన్యానికి రైతులకు మద్దతు ధర లభిస్తున్న సమయంలో, కొందరు రైస్ మిల్లుల యాజమాన్యాలు సిండికేట్‌గా ఏర్పడి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై సిరికొండ నాయకులుతీవ్రంగా హెచ్చరించారు.రైతుల కష్టాన్ని వ్యాపారంగా మార్చుకుని, వారిని బెదిరించడం సరైన పద్ధతి కాదు. రైతులకు న్యాయంగా దక్కాల్సిన ధరను అడ్డుకునే ప్రయత్నాలను మానుకోవాలి. రైతుల చెమటకు విలువ ఇవ్వండి... వారి కష్టాన్ని దోచుకోవాలని చూస్తే ఊరుకునేది లేదు!ఇప్పటికైనా మీ ప్రవర్తన మార్చుకోండి. రైతులకు న్యాయం జరిగే వరకు బి ఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన నిలబడి పోరాడుతారని స్పష్టం చేశారు.అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో అధికారంలోకి వస్తే 24 గంటల ఉచిత కరెంటు అందిస్తామని చెప్పారు.. తీరా ఇప్పుడు చూస్తే ఎనిమిది నుంచి తొమ్మిది గంటల కరెంటు కూడా సరిగా ఇవ్వడం లేదు.. రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకొని రైతులకు తగినంత నాణ్యమైన కరెంటు ఇవ్వాలని తెలపడం జరిగింది లేకుంటే రైతు ఉద్యమానికి పూనుకుంటామన ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ నారబోయిన శ్రీనివాస్, భూషణ్ రెడ్డి,ఆకుల తిరుమల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 9** ముప్కాల్ మండల కేంద్రం లో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి, పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ చుట్టూ చేరి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

# కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 9** ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ చేరి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనికేశి రఘు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాయిలు, ధనుంజయ, సుజాత, స్వప్న, అరవింద, స్వప్న, రాజశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నవజాత శిశు అంబులెన్స్‌లో వైద్య సదుపాయాల తనిఖీ

**మందులు, వైద్య పరికరాలు, రికార్డుల పరిశీలన**

**అత్యవసర సమయాల్లో శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం**





**కామారెడ్డి రూరల్అక్టోబర్ 9(ప్రజాజ్యోతి)**నవజాత శిశువులకు అత్యవసర పరిస్థితుల్లో సత్వర వైద్య సేవలు అందించేందుకు వినియోగిస్తున్న అంబులెన్స్‌లో వైద్య సదుపాయాలు, మందులు, వైద్య పరికరాలు, ఇతర అవసరమైన సామగ్రిని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధికారులు తనిఖీ చేశారు. కామారెడ్డిలో నిర్వహించిన ఈ తనిఖీలో అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న వైద్య సామగ్రితో పాటు మందుల నిల్వలు, వైద్యానికి ఉపయోగించే వస్తువులు, వాటికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నవజాత శిశువుల అత్యవసర వైద్య సేవల నిర్వహణలో భాగంగా అంబులెన్స్‌లో అవసరమైన అన్ని వస్తువులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశాలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్ కుమార్, కామారెడ్డి కోఆర్డినేటర్ తిరుపతి అంబులెన్స్‌ను సందర్శించి తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) శంకర్, పైలట్ సుదర్శన్ సమక్షంలో వైద్య సామగ్రి, మందులు, ఇతర అవసరమైన వస్తువులను పరిశీలించారు. అదేవిధంగా వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, వాటి నిర్వహణ తీరును సమీక్షించారు.

**వైద్య సామగ్రి, మందుల నిల్వలపై ప్రత్యేక పరిశీలన**

నవజాత శిశువులకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందించేందుకు అంబులెన్స్‌లో ఉపయోగించే మందులు, వైద్య పరికరాలు ఎంతో కీలకమైనవి. ఈ నేపథ్యంలో అధికారులు అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న మందులు, వైద్యానికి ఉపయోగించే వస్తువులు, ఇతర అత్యవసర సామగ్రిని పరిశీలించారు. వైద్య సేవలకు అవసరమైన వస్తువులు అందుబాటులో ఉండటంతో పాటు వాటికి సంబంధించిన వివరాలు రికార్డుల్లో సక్రమంగా నమోదు అవుతున్నాయా అనే అంశాలను కూడా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, మందులు అత్యవసర సమయాల్లో ఉపయోగించేందుకు సిద్ధంగా ఉండటం అవసరం. ముఖ్యంగా నవజాత శిశువులకు సంబంధించిన వైద్య సేవల్లో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావులేకుండా అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచడం ప్రాధాన్యత కలిగిన అంశం. ఈ దృష్ట్యా అంబులెన్స్‌లోని వైద్య సదుపాయాలను అధికారులు పరిశీలించారు.

**రికార్డుల నిర్వహణపై సమీక్ష**

అంబులెన్స్‌లో వైద్య సేవలకు ఉపయోగించే మందులు, వస్తువులు, ఇతర సామగ్రికి సంబంధించిన రికార్డులను అధికారులు తనిఖీ చేశారు. వైద్య సామగ్రి వినియోగానికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయడం, అవసరమైన వస్తువుల లభ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించడం, అంబులెన్స్‌ను వైద్య సేవలకు అనుగుణంగా సిద్ధంగా ఉంచడం వంటి అంశాల ప్రాధాన్యతను ఈ తనిఖీ ద్వారా గుర్తించారు. నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో అత్యవసర అంబులెన్స్ సేవలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. శిశువులకు తక్షణ వైద్య సహాయం అవసరమైన సందర్భాల్లో అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, మందులు ఎంతో ఉపయోగపడతాయి. అందువల్ల అంబులెన్స్‌లోని వైద్య సదుపాయాలను క్రమం తప్పకుండా పరిశీలించడం, వైద్య సామగ్రి నిల్వలను పర్యవేక్షించడం, రికార్డులను సక్రమంగా నిర్వహించడం అవసరం.

**సిబ్బంది సమన్వయంతో మెరుగైన సేవలు**

అంబులెన్స్ సేవలు సమర్థవంతంగా కొనసాగాలంటే జిల్లా స్థాయి అధికారులు, కోఆర్డినేటర్లు, వైద్య సిబ్బంది, పైలట్లు సమన్వయంతో పనిచేయడం అవసరం. ఈ నేపథ్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మేనేజర్ సందర్శనలో భాగంగా నిర్వహించిన తనిఖీ ప్రాధాన్యత సంతరించుకుంది. అంబులెన్స్‌లోని వైద్య సామగ్రి, మందులు, ఇతర అవసరమైన వస్తువులు, రికార్డులను పరిశీలించడం ద్వారా సేవల నిర్వహణ తీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్ కుమార్, కామారెడ్డి కోఆర్డినేటర్ తిరుపతి, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శంకర్, పైలట్ సుదర్శన్ పాల్గొన్నారు. నవజాత శిశువులకు అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్‌లోని వైద్య సదుపాయాలు, అవసరమైన సామగ్రి, రికార్డుల నిర్వహణను పరిశీలించడం ఈ తనిఖీ ముఖ్య ఉద్దేశంగా నిలిచింది.

# గవర్నర్ కోటాలో గుజ్జ సత్యంకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

**సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్**

**బీసీల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేస్తున్న సామాజిక సేవకుడు**



**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** గవర్నర్ కోటాలో సామాజిక సేవకుడు గుజ్జ సత్యంకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. బీసీల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న గుజ్జ సత్యంకు ఈసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం ద్వారా బీసీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడిన చింతల శంకర్ ఈ మేరకు తన విజ్ఞప్తిని వెల్లడించారు. ఈ సందర్భంగా చింతల శంకర్ మాట్లాడుతూ.. గుజ్జ సత్యం చాలాకాలంగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. టెక్నో స్కూల్, హోమియో సేవల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ తనవంతు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం తదితర రంగాల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొంటున్నారని వివరించారు.

**బీసీల అభ్యున్నతికి నిరంతర కృషి**

బీసీ వర్గాల సమస్యలు, వారి హక్కులు, సంక్షేమం కోసం గుజ్జ సత్యం జాతీయ స్థాయిలో ఉద్యమాలు నిర్వహిస్తున్నారని చింతల శంకర్ తెలిపారు. బీసీల అభివృద్ధి, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై నిరంతరం స్పందిస్తూ బీసీలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. బీసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వ్యక్తి గుజ్జ సత్యం అని ఆయన అన్నారు. సామాజిక సేవ పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన గుజ్జ సత్యంకు శాసనమండలిలో అవకాశం కల్పిస్తే బీసీ వర్గాల సమస్యలను మరింత బలంగా వినిపించేందుకు అవకాశం ఏర్పడుతుందని చింతల శంకర్ అభిప్రాయపడ్డారు. బీసీల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంతో పాటు, ఆయా వర్గాల అభివృద్ధికి అవసరమైన చర్యల కోసం కృషి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

**బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి**

సామాజికంగా వెనుకబడిన బీసీ వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని చింతల శంకర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై అవగాహన కలిగి, సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులకు చట్టసభల్లో అవకాశం కల్పించడం ద్వారా ఆయా వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో గుజ్జ సత్యం సేవలను, బీసీల కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి గుజ్జ సత్యంకు అవకాశం కల్పించాలని చింతల శంకర్ విజ్ఞప్తి చేశారు. బీసీల సంక్షేమం, సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బట్టు వెంకట రాములు, వెంకన్న, రాజేందర్, దినేష్, సంగాగౌడ్, పెంటయ్య, లింగమయ్య, సురేందర్, మహమ్మద్ ఖాసీం, భూపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పూల సోయగాలతో బతుకమ్మ సంబరాలు

**రంగురంగుల పూలతో అలరించిన విద్యార్థినులు..**

**ఆటపాటలతో పాఠశాలలో పండుగ వాతావరణం**





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు, గ్రామ ప్రజలు కలిసి ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ రకాల రంగురంగుల పూలను తీసుకువచ్చి అందంగా బతుకమ్మలను పేర్చి పండుగకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. పూల పరిమళాలు, విద్యార్థుల ఆటపాటలు, నృత్యాలతో పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణం నెలకొంది.

**ప్రకృతి అందాలకు ప్రతీక బతుకమ్మ**

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల అందాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ ప్రసిద్ధి చెందింది. వర్షాకాలం ముగింపు సమయంలో ప్రకృతిలో విరబూసే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత. ముఖ్యంగా తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను అందంగా అలంకరిస్తారు. ఒక్కో పువ్వు ఒక్కో రంగు, ఒక్కో పరిమళంతో ప్రకృతి అందాలను ప్రతిబింబిస్తుంది. వివిధ రంగుల పూలను వరుసలుగా పేర్చి బతుకమ్మను రూపొందించడం తెలంగాణ మహిళల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలుస్తుంది. తంగేడు పూల పసుపు వర్ణం, గునుగు పూల ప్రత్యేక ఆకృతి, బంతి పూల నారింజ, పసుపు రంగులు, చామంతి పూల అందాలు బతుకమ్మకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పూలను కేవలం అలంకరణకు మాత్రమే కాకుండా ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి చిహ్నాలుగా భావిస్తారు. పూలతో బతుకమ్మను పేర్చడం ద్వారా ప్రకృతిని గౌరవించడం, పూల ప్రాముఖ్యతను గుర్తించడం, సంప్రదాయాలను భావితరాలకు అందించడం జరుగుతుంది.

**ఆటపాటలు.. దాండియా నృత్యాలతో సందడి**

గర్గుల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయబద్ధంగా పూలను సేకరించి బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, దాండియా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ఉత్సాహభరితమైన నృత్యాలు, సంప్రదాయ పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లులు, ఉపాధ్యాయులు కూడా వేడుకల్లో భాగస్వాములై పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

**సంప్రదాయాల పరిరక్షణకు పాఠశాలలే వేదికలు**

విద్యతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి. బతుకమ్మ పండుగ విశిష్టత, పూల ప్రాధాన్యత, ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకతను చిన్నతనం నుంచే విద్యార్థులకు తెలియజేయడం ద్వారా మన సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చు. పండుగలు సామాజిక ఐక్యతను పెంపొందించడంతోపాటు గ్రామీణ సంస్కృతి, సోదరభావం, పరస్పర ఆప్యాయతలను చాటిచెబుతాయి. గర్గుల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు విద్యార్థుల్లో ఆనందాన్ని నింపడంతోపాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల మక్కువను పెంచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి





**చెడు వ్యసనాలకు, సైబర్ మోసాలకు దూరంగా ఉండాలి**

**సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలి..**

**పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన**

**కామారెడ్డి, రూరల్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఈ దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. యువత చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు, సైబర్ మోసాలకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను విచక్షణతో వినియోగించాలని, తెలియని వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, చిన్న వయస్సులోనే తప్పుదోవ పట్టించే అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని పోలీస్ కళాబృందం విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం నింపుతూ నేటి సమాజంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**ప్రేమ పేరుతో మోసాలకు గురికావద్దు**

నేటి రోజుల్లో ప్రేమ పేరుతో పరిచయాలు పెంచుకొని యువతను మోసం చేసే ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఇలాంటి విషయాల్లో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కార్యక్రమంలో సూచించారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, చిరునామాలు, బ్యాంకు వివరాలు, ఓటీపీలు అందించవద్దని హెచ్చరించారు. తెలియని వ్యక్తులను గుడ్డిగా నమ్మకుండా, అనుమానాస్పద పరిచయాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా, వేధింపులకు గురిచేసినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.

**మైనర్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు**

మైనర్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, వాహనం నడిపేందుకు చట్టబద్ధమైన వయస్సు వచ్చే వరకు మైనర్లు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు చిన్న వయస్సులోనే వాహనాలు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని వివరించారు.

**మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పోలీస్ కళాబృందం సభ్యులు వివరించారు. స్నేహితుల ఒత్తిడికి లోనై చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగానికి ప్రోత్సహించినా, వాటి సరఫరాకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. మంచి స్నేహాలను ఎంచుకుంటూ క్రీడలు, విద్య, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం**

సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పడం, నకిలీ బహుమతులు, ఉద్యోగాల పేరుతో వచ్చే సందేశాలను నమ్మడం వల్ల ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని వివరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని బహిరంగంగా పంచుకోవద్దని, నకిలీ ఖాతాలు, తప్పుడు ప్రచారాలు, ఆన్‌లైన్ వేధింపుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని తెలిపారు.

**మహిళల భద్రత, పోక్సో చట్టంపై అవగాహన**

మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని కార్యక్రమంలో వివరించారు. మహిళలను వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని తెలిపారు. బాలలపై లైంగిక నేరాల నిరోధానికి ఉద్దేశించిన పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలు తమకు ఎదురయ్యే ఇబ్బందులను దాచిపెట్టకుండా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల సమస్యలను శ్రద్ధగా వినాలని సూచించారు. ఈ సందర్భంగా షీ టీమ్ విధులు, మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను డబ్ల్యూపీసీ సౌజన్య విద్యార్థులకు వివరించారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

**పాటలు, ప్రదర్శనలతో చైతన్యం**

పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, ఆయన బృందం పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. సాధారణ ఉపన్యాసాలకు భిన్నంగా కళారూపాల ద్వారా వివిధ సమస్యలను వివరించడంతో విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండటం, తల్లిదండ్రులు, అధ్యాపకుల సూచనలు పాటించడం, చదువుపై ఏకాగ్రత కలిగి ఉండటం, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం వంటి అంశాలను వివరించారు. మూఢనమ్మకాలకు లోనుకాకుండా ప్రతి విషయాన్ని వివేచనతో ఆలోచించాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవడంతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, మానవీయ విలువలను అలవర్చుకోవాలని తెలిపారు. చిన్న వయస్సులో చేసే తప్పులు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, ప్రతి అడుగు ఆలోచించి వేయాలని హితవు పలికారు.

**అత్యవసర సమయాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలి**

అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 112ను సంప్రదించాలని, సైబర్ ఆర్థిక మోసాలకు గురైతే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని 1908 నంబర్‌కు, మహిళల భద్రతకు సంబంధించిన సహాయం కోసం షీ టీమ్ నంబర్ 8712686094ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. యువతలో చట్టాలపై అవగాహన పెంపొందించడం, సైబర్ నేరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తెలియజేయడం, మహిళలు, బాలల భద్రతపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

# పదవులకోసం కాదు పనిచేసే వారికే ఓటు వేయండి

మరోసారి ఎమ్మెల్సీ బరిలో అశోక్ సార్
గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలు తారుమారు చేసిన పాలకూరి అశోక్
ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని ధీమా
విలేకరుల సమావేశంలో వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ సార్







**ఖమ్మం :** పదవులకోసం కాదు పనిచేసే వారికే ఓటు వేయాలని ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ సార్ అన్నారు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది రాత్రికి రాత్రే ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పుట్టుక వస్తున్నారని, అటువంటి తగిన గుణపాఠం చెప్పాలని, నిత్యం జనం కోసం పనిచేసే వారికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు గత 12 సంవత్సరాలుగా నిరుద్యోగులకు నిధులు లేవు, నియామకాలు లేవు. ఇంటికో ఉద్యోగం లేదు, ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు లేవు. ఊకదంపుడు ఉపన్యాసాలు, 420 హామీలు తప్ప నిరుద్యోగులకు మిగిలింది శూన్యం అని అన్నారు. ప్రైవేటు ఉద్యోగాల్లో నాన్ లోకల్ కబ్జా అత్తెసరు ప్రభుత్వ ఉద్యోగాలు తెలంగాణలో నిరుద్యోగ భారతం. ప్రమాదపుటంచున ప్రభుత్వ విద్య నెలకొని ఉందని అన్నారు గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 వేల మొదటి ప్రాధాన్యత ఓటు 90 వేల రెండో ప్రాధాన్యత ఓటు సాధించి బిఆర్ఎస్ ఓడిపోవడానికి తానే కారణమయ్యానని, ప్రధాన పార్టీలకు ముచ్చమటలు పట్టించానని అన్నారు. 90శాతం పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలను కాదని కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి తెలంగాణ పిసిసి రెడ్డి కాంగ్రెస్ గా మారిందని అన్నారు. బిఆర్ఎస్ సైతం ఓసీలకే టికెట్లు కేటాయించడానికి ప్రయత్నం చేస్తుందని అదే జరిగితే ఆ రెండు పార్టీలను, బీసీలు 100 శాతం బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు. రెండు పార్టీలు హైబ్రిడ్ మొక్కలను తెర మీదకి తెస్తున్నాయని, జన సంబంధం లేని వారు, తెలంగాణ అస్తిత్వం తెలియని వారు, డబ్బుల సంచులతో పోటీ చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం స్థానాలు బీసీలకు కేటాయిస్తామని హామీ ఇచ్చి అసెంబ్లీలో కోర్టుల్లో నాటకలాడి బీసీలను నిండా ముంచిందని, ఇప్పుడు బీసీలకు సీట్లు కేటాయించడానికి అవకాశం ఉన్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 10 శాతం కూడా లేని ఓసీలు 70 శాతం అసెంబ్లీని కబ్జా పెట్టారని అన్నారు గత 15 ఏండ్లుగా నిరుద్యోగుల కోసం, తెలంగాణ సమాజం కోసం పనిచేసానని అటు బిఆర్ ఎస్ ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు 18 కేసులు పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన నిరుద్యోగుల పక్షమే తప్ప ఏ ప్రభుత్వానికి అంట కాగలేదని, ప్రాణాలు ఫణంగా పెట్టి మూడు సార్లు ఆమరణ నిరాహార దీక్షలు చేసానని, లక్షల మందికి తన ఆన్లైన్ పాఠాల ద్వారా తక్కువ ఫీజుతో, ఉచితంగా పాఠాలు భోదించానని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నడి రోడ్డుపై నిలబడి పోలీసుల దీగ్భంధాలు చేధించుకుంటూ, నిత్యం కోర్టు మెట్లు ఎక్కుతు నిలబడి గొంతు ఎత్తానని నిరుద్యోగులు, బిసిలు, ఎస్సి, ఎస్టీ, మైనార్టీలు అండగా నిలబడతారని అన్నారు. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కేవలం 13 వేల ఉద్యోగాలు ఇచ్చి 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతుందని, నిరుద్యోగులను నిండా ముంచిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రెండు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీని పాతంలోకి తొక్కుతారని విమర్శించారు. తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పన తన ఎన్నికల నినాదని ప్రకటించారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాల ప్రకటన ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. పవర్ సెక్టార్ లో 5300 ఉద్యోగాలతో ఆర్థిక శాఖ ఆమోదం పొందిన ఇంతవరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. 25 వేల ఉద్యోగాలతో మెగా డిఎస్సిని ఉద్యోగ క్యాలెండర్లో ప్రకటించినా ఇప్పటివరకు దిక్కు లేదన్నారు సర్కారు బడిని బాగు చేస్తామని రేవంత్ రెడ్డి ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఏమీ లేదన్నారు. 33 జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు పేరుకే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, తెలంగాణ అస్తిత్వంను ఆంధ్రుల గుప్పెట్లో పెట్టారని భౌగోళిక తెలంగాణ తప్ప సామాజిక తెలంగాణ సాధ్యం కాలేదని, తెలంగాణ ఉన్నత కులాల చేతిలో బందీ అయ్యిందని, ఎస్సీ ఎస్టీ, బిసి వర్గాల్లో చైతన్యం ఓటు రూపంలో వచ్చినప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలందరూ ఐక్యమైనప్పుడే మనకు న్యాయం జరుగుతుంది. ఈ ఊడిగం ఇంకా ఎన్నాళ్లు అని ప్రశ్నించారు. మేమెంతో మాకంత నినాదంతో చేతులు బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.వి గౌడ్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బానోతు భద్రు నాయక్ , నాగరాజు, జి. వెంకటనారాయణ, ప్రణీత్, కృష్ణ,బి రమేష్,డి ఉదయ్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

# పూల పండుగకు విద్యార్థుల కళా నీరాజనం

**బతుకమ్మ పాటలు, కోలాటాలతో బిర్లా పాఠశాలలో సందడి**

**బిర్లా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**





**వరంగల్ :** వరంగల్ ని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు తెలంగాణ పూల పండుగ వైభవాన్ని చాటిచెప్పాయి. రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, చిన్నారుల నృత్యాలు, విద్యార్థుల కళా ప్రదర్శనలు, సంప్రదాయ ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా పాల్గొనడంతో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. బిర్లా విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, కళారూపాలు, నాట్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. చిన్నారులు తమ ప్రతిభను వేదికపై ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల సృజనాత్మకతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి అద్భుతమైన ప్రతీక అని అన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ జరుపుకునే ఈ పండుగ మన సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం మన ప్రాంతీయ గుర్తింపును చాటిచెబుతుందని అన్నారు. పాఠశాలల్లో పండుగలను నిర్వహించడం వల్ల విద్యార్థులకు పుస్తకాల ద్వారా లభించే జ్ఞానంతో పాటు ప్రత్యక్ష అనుభవం కూడా కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు చక్కని వేదికగా నిలుస్తాయని, ఇలాంటి వేడుకలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు కళలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బతుకమ్మ సంబరాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ పాటలు, కోలాటాలు, ఆటపాటలతో వేడుకలు మరింత కళకళలాడాయి. విద్యార్థుల ప్రదర్శనలను తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. పాఠశాల వేదికగా విద్యార్థులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు ఒకచోట చేరి పండుగను జరుపుకోవడం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో బతుకమ్మ వేడుకల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు చైర్మన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారి ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శనలు చేయడానికి ప్రేరణ లభిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ సంప్రదాయాల పరిమళాన్ని విద్యార్థుల కళా ప్రదర్శనలతో మేళవించిన బతుకమ్మ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నింపాయి. సంస్కృతిని గౌరవిస్తూ, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

# సూర్యాపేట జిల్లాకు అరుదైన గౌరవం.. ఆర్టీఐ అమలులో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం.. గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం

**సూర్యాపేట :** సమాచార హక్కు చట్టం అమలులో సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. పారదర్శకమైన పాలన, వేగవంతమైన సమాచార వేదికగా నిలవడంతో సూర్యాపేటను "ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, శుక్రవారం రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల వారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు . పారదర్శక పాలనకు దక్కిన గుర్తింపు ప్రజాస్వామ్యంలో పౌరులకు సమాచార హక్కు చట్టం ద్వారా వేగవంతమైన, ఖచ్చితమైన సేవలు అందిస్తూ, వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో సూర్యాపేట జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపింది. జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్టీఐ దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించడం వల్లే ఈ అరుదైన గుర్తింపు సాధ్యమైందని అధికారులు తెలిపారు. అభినందనల వెల్లువ రాష్ట్రంలోనే అత్యుత్తమ జిల్లాగా ఎంపికైన అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు జిల్లా అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు హృదయపూర్వక అభినందనలు తెలిపినారు. అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, ఆర్టీవో పురుషోత్తమ రెడ్డి, డిపిఆర్ఓ వల్లోజి శ్రీనివాసరావు, డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ సిహెచ్.అనిల్ కుమార్, ఇడి ఎస్ సి కార్పొరేషన్ ఉపేందర్, డిఎస్ డిఓ వెంకట్ రెడ్డి, డిఐఇఓ సులోచన రాణి, జిఎమ్ ఇండస్ట్రీస్ భారతి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## అంగన్ మిలన్ సేవా"బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్




**శేరిలింగంపల్లి :** మదినగూడ డివిజన్ లో, మండల ప్రజా పరిషత్ "అంగన్ మిలన్ సేవా" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది,బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్ - 2026, సందర్భంగా,ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకొని, మదినగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వై రాజు యాదవ్ ఆధ్వర్యంలో, గంగారం గ్రామం అంగన్వాడీ,కేంద్రంలో,"అంగన్ మిలన్ సేవా" కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అంగన్వాడీ కేంద్రన్నీ సందర్శించి కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ గురించి చర్చించి, అనంతరం అంగన్వాడీ సిబ్బందిని, శాలువాతో సత్కరించి, పిల్లలకు పండ్లు,బిస్కెట్లు మరియు ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగింది,ముఖ్య అతిథిగా, డాక్టర్ అజిత్ సేనాపతి బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మేరీ మేడంగారు మరియు సీనియర్ నాయకులు దేవల్ యాదవ్ ,మాజీ కౌన్సిలర్ రమణయ్య సత్యనారాయణ రాజు ఓబీసీ మోర్చా సురేష్ కుర్మ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఓబిసి మోర్చా కార్యదర్శి రామ్ రెడ్డి రామ్మోహన్ శేఖర్ ముదిరాజు అశోక్ ముదిరాజ్ స్వామి నరసింహ యాదవ్ రాజు ముదిరాజ్ దేవేందర్ దేవేందర్ రావు పాలెం శ్రీనివాస్ యాదవ్ , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనరు.

## పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి.

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ - కొత్వాల.**



ఖమ్మం-నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కుకు అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును నమోదు చేసుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గ్రాడ్యుయేట్ యువకులు తమ సమస్యలను శాసనమండలిలో వినిపించేందుకు ప్రతి ఒక పట్టభద్రుడి భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందు తప్పనిసరిగా ఓటర్ నమోదు చేయించుకోవాలని అన్నారు. నిర్ణీత గడువు లోగా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేయించుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కొత్వాల అన్నారు. పట్టభద్రుల ఆశయాలను శాసనమండలిలో బలంగా వినిపించే అవకాశం కాంగ్రెస్ అభ్యర్థిని ఎన్నుకోవడం ద్వారా కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు విధిగా పట్టభద్రుల ఓట్లు నమోదు చేయించేలా కృషి చేయాలి - కొత్వాల ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రుల ఓట్లు విధిగా నమోదు చేయించేలా కృషి చేయాలని కొత్వాల పిలుపు నిచ్చారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త (గ్రాడ్యుయేట్) తమ ఓటును నమోదు చేసుకోవడంతో పాటు తమకు తెలిసిన వారి ఓట్లు కూడా నమోదు చేయించేలా కృషి చేయాలని కొత్వాల కోరారు.

## నార్కెట్‌పల్లి ఎస్ఐ బంగారం రికవరీ వివాదం - ఎస్ఐ పై వేటు



**నల్గొండ :** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో స్వాధీనం చేసుకున్న బంగారం రికవరీలో కొంత బంగారం పక్కదారి పట్టిందనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఆరోపణల నేపథ్యంలో నార్కెట్‌పల్లి ఎస్ఐ ని జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారంలో మరో అధికారిపై కూడా ఆరోపణలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. ఆ అధికారిపై చర్యలు లేకపోవడంపై పోలీస్ శాఖలో విమర్శలు వినిపిస్తున్నాయి.

## బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక..బతుకమ్మ కు అధికారిక ఘనత తెచ్చిన కేసీఆర్...

**ప్రజలందరికీ బతుకమ్మ, శరన్నవరాత్రుల శుభాకాంక్షలు..మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**



**సూర్యాపేట :** మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులందరికీ మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పితృ అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు ఆదివారం నుంచి ప్రారంభమయ్యే దేవి శరన్నవరాత్రోత్సవాలు ఐక్యతతో, ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎక్కడా లేనివిదంగా ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో ఖండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. పోరాడి సాధించిన తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపునిచ్చి అధికారికంగా నిర్వహించుకునేలా చేసిన ఘనత ఆనాటి మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. ఎంగిలి పువ్వు తో ప్రారంభమయ్యే బతుకమ్మ, దేవీ నవరాత్రుల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967